## ప్రాజెక్టు పని - 9

# పని మరియు శక్తి

**తొమ్మిదవ తరగతి విద్యార్థులకు ప్రాజెక్టు పనిగా ఇవ్వదగిన కొన్ని అంశాలు దిగువ తెలియజేయబడినాయి. వీటిలో ఏ ఒక్కటైనా విద్యార్థులు చేయవచ్చును. వారి నివేదిక కనీసం రెండు ఎ4 పేజీలో ఉండేలా వ్రాయమని చెప్పాలి.**

1. ఒక వస్తువు దాని స్థితి వలన, స్థానం వలన పొందే శక్తిని చూపే సందర్భాలకు సంబంధించిన ఛాయా చిత్రాలను సేకరించి స్క్రాప్ బుక్‌ను తయారు చేయండి. వివరాలతో నివేదిక వ్రాయండి.
2. స్థితి శక్తిని కలిగి ఉండే వస్తువులకు సంబంధించిన 20 ఉదాహరణలను వ్రాయండి. వీలైతే వాటి ఛాయా చిత్రాలను కొన్నింటిని సేకరించండి.
3. గతి శక్తిని కలిగి ఉండే వస్తువులకు సంబంధించిన 20 ఉదాహరణలను వ్రాయండి. వీలైతే వాటి ఛాయా చిత్రాలను కొన్నింటిని సేకరించండి.
4. స్థితి శక్తి మరియు గతి శక్తిని కలిగి ఉండే వస్తువులకు సంబంధించిన 20 ఉదాహరణలను వ్రాయండి. వీలైతే వాటి ఛాయా చిత్రాలను కొన్నింటిని సేకరించండి.
5. శక్తి నిత్యత్వ నియమాన్ని వివరించే సమాచారాన్ని సేకరించండి. ఫ్లో ఛార్టును తయారు చేయండి. అవసరానికి తగిన బొమ్మలను సేకరించి నివేదికలో అంటించండి.
6. అంతర్జాతీయ శాంతి, సహకారం మరియు భద్రతలపై పెరుగుతున్న శక్తి అవసరాలు మరియు శక్తినిత్యత్వము ప్రభావం గురించిన సమాచారాన్ని సేకరించండి. ఒక నివేదికను తయారు చేయండి.
7. వివిధ శక్తి వనరులకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి, వాటి ద్వారా శక్తిని గ్రహించుటలో గల లాభ నష్టాలను గూర్చి ఒక నివేదికను తయారు చేయండి.
8. వివిధ శక్తి వనరుల నుండి శక్తిని సంగ్రహించే విధానాన్ని చూపే కొన్ని నమూనాలను తయారు చేయండి.

IGNITE PHYSICS * THINK BETTER * ignitephysics.weebly.com

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com